
17వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,18 ఆగస్టు 2024


## జర్నలిస్టులు ఆదర్శంగా నిలవాలి.. ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని రుస్తుం బాద లెప్రసీ కాలనీలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగాపాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ విలేకరులు కూడా అనేక సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటారని అన్నారు.ఏపీజేడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలోని మంచి చెడులను ప్రజలకు వివరించడమే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన నాకు కూడా మీ అమూల్యమైన సలహాలు, అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇజ్రాయెల్, నాయుడు మారుతీ రావు, సీనియర్ జర్నలిస్టులు సిహెచ్ వెంకటేశ్వరరావు, కేతనేడి పాండురంగారావు, కుమార్, చెరుకూరి రాజేష్, మద్దాల మురళీధర్, రాంబాబు, నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు జనసేన పార్టీ నాయకులు బందెల రవీంద్ర, ఆకేనా చంద్రశేఖర్, వలవల నాని, వట్టిప్రోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఒక్క టన్ను ఇసుక కూడా
## అక్రమంగా రవాణా జరగకూడదు

- 20 టన్నుల సామర్థ్యానికి మించిన వాహనాలను అనుమతించవద్దు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇసుకఅక్రమ రవాణాను అరికట్టేందుకు స్టాక్ పాయింట్ల వద్దకు 20 టన్నులకు మించి సామర్థ్యం కలిగిన వాహనాలను అనుమతించవద్దని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారుల ను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో శనివారం జిల్లా ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క టన్ను ఇసుక కూడా అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఒక వ్యక్తికి (ఆధార్ కార్డు) 20 టన్నులకు మించి మంజూరు చేయరు కావున ఇసుక స్టాక్ పాయింట్ల వద్దకు 20టన్నుల సామర్థ్యానికి మించిన వాహనాలను అనుమతించ కుండా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు జిల్లా ఇసుక కమిటీలో తీర్మానం చేయడంజరిగిందన్నారు.జిల్లాలోని కుక్కునూరు మండలంలోని ఇబ్రహీంపేట,వింజరం, ఉంగుటూరు మండలంలోని చేబ్రోలులలో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక లోడింగ్ జరుగుతుందని, ఆ సమయం తరువాత ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించేందుకు పోలీసు, రెవిన్యూ సిబ్బందిని ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా 24గంటలూరికార్డింగ్ ఉండేలా చూడాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలు సీజ్ చేసి,కేసు నమోదు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గనులశాఖడిప్యూటీ డైరెక్టర్‌బి.రవికుమార్, ఉపరవాణాకమీషనర్ ఎస్.శాంత కుమారి, గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఇరిగేషన్ రివర్ కన్సర్వేటర్ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, కాలుష్య నియంత్రమండలి రీజినల్ అధికారి రెజినా బేగం, ఆర్‌టిఓ శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి కూడా
## ఆళ్ళనాని రాజీనామా

- ఏలూరులో పార్టీ ఆఫీస్ కూల్చివేత
ఆరోపణలు అపోహ మాత్రమే



**ఏలూరు,సూర్య బ్యూరో :** ఏలూరులో మాజీ ఉపముఖ్యంత్రి, ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని శనివారం మీడియా సమావేశం నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.తాను రెండు అంశాలమీద ఈసమావేశం ఏర్పాటు చేశానన్నారు. మొదటిది ఏలూరు జిల్లా అధ్యక్ష ఏలూరు ఇంచార్జీ పదవికి ఇటీవల రాజీనామా చేసానని,అప్పుడు నేను పార్టీకి ఎలాంటి రాజీనామా చేయలేదని పేర్కొన్నారు.కానీ ఈసమావేశం కారణం అదేనని,నా వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నానని ఆళ్ల నాని పేర్కొన్నారు. శుక్రవారం ఏలూరులో జరిగిన పార్టీ కార్యాలయం కూల్చివేత విషయంలో కూడా ఎవరూ అపోహలు పొందవద్దన్నారు.ఆపార్టీ కార్యాలయం ఎవరైతే లీజుకు ఇచ్చారో, అతను అమెరికాలో ఉంటారు..రవిచంద్ర అని,మా మిత్రుడు అని తెలిపారు. నా అభ్యర్థన మేరకు 2సంవత్సరాల లీజు కోసం 2017లో ఆస్థలం తీసుకున్నామని ఆళ్ళనాని వివరించారు.ఆతర్వాత అందులోనే తాత్కాలిక నిర్మాణాలు చేపట్టామని వివరించారు.కానీ గత ఏడాదిగా ఆ స్థలం తిరిగి ఇవ్వాలని,దాన్ని డెవలప్మెంట్‌కి ఇచ్చుకుంటామని స్థల యజమాని కోరటం జరిగిందని,ఆ విషయం గత ఏడాది రీజినల్ కో – ఆర్డినేటర్ మిథున్ రెడ్డికి చెప్పటం జరిగిందని వివరించారు.ఆయన ఎన్నికలకు 3నెలల ముందే స్థలం యజమానికి ఇచ్చేయాలని చెప్పటం జరిగింది ..కానీ ఎన్నికల వేళ కార్యాలయం తీసేస్తే మంచి విధానం కాదు అని సమయం తీసుకోవటం జరిగిందని తెలిపారు.15రోజుల క్రితమే స్థలాన్ని యజమానికి హ్యాండోవర్ చేయమని పార్టీ నాయకులు నిర్ణయించటం జరిగిందని,ఆగస్టు1వతేదీన స్థలాన్ని అప్పగించామన్నారు .ఆగస్టు 15 కార్యక్రమం నిర్వహణ కోసం స్థల యజమాని అనుమతి తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు.అనంతరం ఆగస్టు 16వ తేదిన స్థలాన్ని స్థలయజమాని పూర్తి స్థాయిలో హ్యాండోవర్ చేసుకున్నారు.ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు...ప్రజలు నాయకులు గమనించాలి అని కోరుతున్నానని ఆళ్ళ నాని పేర్కొన్నారు. గెలుపు ఓటములకి అతీతంగా ఏలూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, తాను ఎన్నికల్లో ఆరుసార్లు పోటీ చేశానని, మూడుసార్లు విజయం సాధించానని తెలిపారు.నా రాజీనామా కేవలం నా వ్యక్తిగతం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

### సెప్టెంబరు 20 నాటికి ఈ పంట నమోదు చేయాలి
జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సాగుకు సంబంధించి ఈ–పంట నమోదును సెప్టెంబర్ 20 నాటికల్లా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టిరాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు.శనివారం ఆయన మండలంలోని లిఖితపూడి గ్రామంలో ఈ–పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు.ఈ–క్రాప్ నమోదు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ఈ–పంట నమోదును సెప్టెంబర్ నెల 20 నాటికి కల్లా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.

రైతులు సాగు చేస్తున్న పంట వివరాల నమోదుతోనే పంట సాయం, పంటల భీమా, తదితర ప్రభుత్వ పథకాలు అందజేయడానికి వీలవుతుందని, ఇందుకు ఈ–పంట నమోదు తప్పనిసరిఅన్నారు. దీనిని బాధ్యతగా తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ–పంట నమోదులో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. రైతులు ఏపంటను సాగు చేస్తే అదే పంటను నమోదు చేయాలన్నారు.మరో పంట సాగు చేసినట్లు నమోదు చేస్తే వారిపై చర్యలు తప్పవన్నారు.కౌలుదారు అనే విషయాన్ని స్పష్టముగా ఈ–పంటలో నమోదు చేయాలని తెలిపారు. రోజుకు వీలైనంత ఎక్కువ పరిధిలో ఈ–పంట నమోదు చేయాలని అన్నారు.

క్షేత్రస్థాయిలో ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్న కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ–పంట డిజిటల్‌యాప్‌లో వాస్తవ సాగు దారులు పేర్లనే నమోదు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవోఎం.అచ్యుతఅంబరీష్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఈదా అనిల్ కుమారి, తహసిల్దార్ రాజేశ్వరి, ఏవో శామ్యూల్ జాన్సన్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విఆర్ఓ, తదితరులు ఉన్నారు.

### రామరాజుకు ప్రముఖులు పరామర్శ



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు (రామ రాజు)తండ్రి నరసింహారాజు(94)బుధవారంమృతి చెందారు. శనివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి రామరాజును పరామర్శించారు.

యలమంచిలి మండలం, ఏనుగువాని లంక గ్రామంలో,రామరాజు స్వగృహం నందు నరసింహారాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో వాతాడి ఉమామహేశ్వర రావు,కొల్లుపెద్దిరాజు,జక్కం శ్రీమన్నా రాయణ, గుబ్బల నాగరాజు,వలవల నాని, పోలిశెట్టి సాంబ, గంటా కృష్ణ, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 20,21తేదీలలో ఎన్.ఆర్.ఐ.లో
## జాతీయస్థాయి కోడింగ్ హాకతాన్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి పోతవరప్పాడు గ్రామ సమీపం గోపాలపురంలో గల ఎన్.ఆర్.ఐ.ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సి.యస్.ఇ.విభాగం ఆధ్వార్యంలో,కోడ్‌గ్నాన్ డెస్టినేషన్ ఐ.టి. సొల్యూషన్స్ సౌజన్యంతో రెండు రోజుల జాతీయస్థాయి కోడింగ్ కాంపటేషన్స్ అయినటువంటి హాకతాన్ 4.0సెప్టెంబర్ 20,21వ తేదీన కళాశాల అవరణలో నిర్వహించబడుతున్నట్లు కళాశాల ఛైర్మన్ డా.ఆర్.వెంట్రావు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్,డిగ్రీ విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్, డేటా సైన్స్, ఐ.ఓ.టి. వేస్ట్ మానేజ్మెంట్స్ వంటి అంశాలపై కోడింగ్ చేసి సమాజంలో ఉన్న ఎన్నో నిత్య సమస్యలకు పరిష్కారం అన్వేషించే ఈ పోటీలకు ఎన్.ఆర్.ఐ. శ్రీకారం చుట్టిందని కళాశాల ప్రిన్సిపల్ డా.సి. నాగభాస్కర్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పోస్టర్ లాంచ్ అకడమిక్ డైరెక్టర్ డా.జి. సాంబశివరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ డా.డి. సునీత,ఐ.టి. విభాగాధిపతి డా.జె.రాజేంద్ర ప్రసాద్,ప్లేస్మెంట్ డైరెక్టర్ డా. ఎన్.వి. సురేంద్ర బాబు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకుఈ సందర్భంగా రూ.30వేలు మొదటి బహుమతి,రూ.20వేలు రెండవబహుమతిగా నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జైలులో ఉన్న ముద్దాయిలు అదాలత్‌ల ద్వారా రాజీ చేసుకోవచ్చు

సివిల్ జడ్జి శ్రీనివాసరావు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జైలులో వున్న ముద్దాయిలు జైల్ అదాలత్‌ల ద్వారా తమ కేసులను రాజీ చేసుకోవచ్చునని అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయనస్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. భీమవరం, పాలకొల్లు కోర్టులకు సంభందించిన కేసులలో నీ ముద్దాయి కూడా నర్సాపురం సబ్ జైల్ నందు ఉండటం వల్ల ముద్దాయిల కేసు వివరాలు,వారి ఆరోగ్యంపై ఆరాతీశారు.ఉచిత న్యాయవాదులు అందించే న్యాయ సేవలపై ఆరాతీశారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే జైల్ అదాలత్ ఉపయోగించుకొని రాజీ పడతగిన కేసులలోని ముద్దాయిలు వారి బంధువుల ద్వారాగాని, న్యాయవాది ద్వారా గారి పిర్యదిదారులను సంప్రదించి కేసులనురాజీ చేసుకొనే దిశగా ప్రయత్నించాలన్నారు .సెప్టెంబర్14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కూడా జైల్ ముద్దాయిల కేసులు పరిష్కరించు కోవచ్చునన్నారు.ఒకసారి జైల్ నుంచి బయటకు వెళ్లిన వారునేరప్రవృత్తినివీడి,కుటుంబసభ్యులకి, సమాజంలో మంచి వారిగా మారాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జైల్ విజిటింగ్ లాయర్ కె.శిరీష, లీగల్ ఎయిడ్‌కౌన్సిల్ సి.హెచ్ వెంకటేశ్వరరావు, పి.ఎల్.వి డి.వరలక్ష్మి,ఉపకారాగారంపర్యవేక్షణ అధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రత కోసం రాష్ట్రంలో ప్రత్యేకచట్టం తీసుకురావాలి

ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల భద్రత కోసం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్‌వర్కింగ్ జర్నలిస్ట్స్ 67వ వార్షికోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగసురేష్ అధ్యక్షత వహించారు. తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ 67సంవత్సరాలసుదీర్ఘచరిత్రకలిగిన ఎ.పి.యు.డబ్ల్యూ.జే. జర్నలిస్టుల కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్ర,జాతీయ స్థాయి సమస్యల పరిష్కారం కోసం పై స్థాయిలో పోరాడుతూనే, స్థానిక స్థాయిలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్‌క్లబ్‌లు ఏర్పాటు చేసి కృషి చేస్తూ వచ్చిందని అన్నారు. సభ్యుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కట్టుబడి ఉందని , ఇళ్లస్థలాల కోసం చేస్తున్న కృషి త్వరలో ఫలిస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టులసమస్యలపైఎ.పి.యు.డబ్ల్యూ.జే. రూపొందించిన పదిహేను అంశాల డిమాండ్ల పత్రాన్ని ఇప్పటికే సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి, శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా కు అందచేసామని, నారా లోకేష్ సహా పలువురు మంత్రులకు అందచేసామని తెలిపారు. ఎ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ప్రతినిధి బృందం త్వరలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలపైవివరంగా చర్చిస్తుందనిఅన్నారు.ఎ.పి.యు. డబ్ల్యూ.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యడ్లపల్లి మురళీ కృష్ణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కె.మోషేబాబు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు గారపాటి ప్రసాద్,సభ్యులుబాసంశెట్టి బాలబాలాజీ, తదితరులు మాట్లాడారు. ఇటీవల కన్నుమూసిన రామోజీ రావు, సీనియర్‌సంపాదకుడుగారపాటి ఉపేంద్రబాబు, సీనియర్ పాత్రికేయుడు కూన పాపారావు మృతికి సంతాపం తెలిపి మౌనం పాటించారు.ప్రెస్ క్లబ్ తరపున పలువురికి ఆర్థిక సహకారాన్ని అందించి సత్కారం చేశారు.న్యాయశాస్త్ర పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్, జర్నలిజం డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణత సాధించిన కొత్తపల్లి గోపీచంద్ ,మేకా ఆదినారాయణలను పాత్రికేయులు సత్కారం చేశారు.

### నాయుడును ఆదర్శంగా తీసుకోవాలి.. సర్పంచ్ సుజాత



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** అనేక సేవా కార్యక్రమాలకు నరసాపురం నియోజకవర్గంలో కేంద్ర బిందువుగా ఉన్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ సంది సుజాత అన్నారు. శనివారం మండలంలోని మల్లవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కు పాఠశాల పూర్వవిద్యార్థిని కీ.శే.రాలు తోట గౌరి కుమారి జ్ఞాపకార్థం వారి సోదరుడు బండారు విశ్వ మెహన్ కుమార్ ధన సహాయంతో రూ.15000/–ల విలువగలకంప్యూటర్‌ప్రింటర్ను బహుకరించారు. ఈసందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ సంధి సుజాత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి విద్య వైద్యానికి ఇబ్బందులు పడుతున్న ఎంతోమందికి సేవలు అందిస్తున్నారని, ప్రతినెల పేదలకు నిత్యవసర వస్తువులు అందజేస్తూ ఆదుకుంటున్న నాయుడు నాదర్శంగా తీసుకోవాలన్నారు. బండారు మోహన్ మాట్లాడుతూ నాయుడు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు తనకు స్ఫూర్తినిచ్చేయనిఅన్నారు.

కార్యక్రమంలో పులఖండం త్రినాధ్,పుల ఖండం చిట్టిబాబు, సంధి నరసింహ రావు, పులఖండం రామకృష్ణ, అడ్డాల గోపీ నాధ్,పుల ఖండం మాధవ్ రమేష్,ఏలూరి సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కిటకిటలాడిన చిన్న వెంకన్న ఆలయం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శేషాచల కొండపై పోటెత్తిన భక్తులు శ్రావణమాసం 2వ శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి కాలినడకన వచ్చి భక్తులు స్వామివారి ఆలయ ప్రాంతాల్లో చేత తీరి వేకువజామునే కేశఖండన శాల క్యూలైన్లలో, ప్రసాదం క్యూలైన్లు, అల్టిమేట్ కళ్యాణమండపం భక్తులతో పోటెత్తింది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు అన్ని విభాగాలలో ఆలయ అధికారులు భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సుమారు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అని ఆలయ వర్గాలు తెలిపాయి.

### తూ.గో. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఇసుక లభ్యత వివరాలు



**భీమవరం,మేజర్‌న్యూస్:** తూర్పు గోదావరి, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల వారిగా స్టాక్ పాయింట్లు వద్ద శనివారం నాటికి ఇసుక లభ్యత వివరాలు ఈ విధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు – 5,603 మెట్రిక్ టన్నులు, పెండ్యాల–1,04,076 మెట్రిక్ టన్నులు, నిడదవోలు మండలం పందలపర్రు – 37,602 మెట్రిక్ టన్నులు,ఆయా స్టాక్ పాయింట్లు వద్ద టన్ను ఒక్కింటికి రూ.270లు, అలాగే బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం –23,739 మెట్రిక్ టన్నులు ఆయా స్టాక్ పాయింట్లు వద్ద టన్ను ఒక్కింటికీ రూ.265లు చెల్లించి ఇసుకను ఉచితంగా పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
ఆదివారం,
18 ఆగస్టు 2024


## కల్వర్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోనిమెయిన్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సిసి కల్వర్ట్ పనులను శనివారం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

పనులను సరైన సమయంలో, నాణ్యతా లోపం లేకుండా,సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అంతేగాక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పలుసూచనలు చేశారు.ఆయన వెంట జనసేనపార్టీ పట్టణం అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,వలవల నాని,గుబ్బల మార్రాజు, ఆకన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్య ఉదంతంపై నిరసన ర్యాలీ



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** కలకత్తాలో ప్రభుత్వ వైద్యురాలి పై సామూహిక అత్యాచారం హత్య గావించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ముదినేపల్లి పిహెచ్సి వైద్య సిబ్బంది నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు శాంతిశ్రీ,శ్వేత మాట్లాడుతూ ఒక పథకం ప్రకారము దండగులు దుశ్చర్యకు పాల్పడ్డారని దీనిపై చర్యలు కంటి తుడుపుగానే ఉన్నాయని వాస్తవ దోషులను కాపాడ్డే ప్రయత్నాలు జరుగుతున్నాయేమో అని అనుమానాలు కలుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఏపీ నిట్ ఆణిముత్యాలు

### కోర్సులవారీగా బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులు







**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఎన్నో కలలు మరెన్నో ఆశలతో నాలుగేళ్ల క్రిందట ప్రాంగణంలోకి అడుగుపెట్టారు. లక్ష్యాలను నిర్దేశించుకునివాటిసాధనకు నిరంతరం కఠోరంగా శ్రమించారు.ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగి తమ కలలను సాకారం చేసుకుని ఆణిముత్యాలుగా మెరిశారు.

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్)లో 2020-24 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు నిట్6వ స్నాతకో త్సవంలో కోర్సులువారిగా అత్యధిక గ్రేడ్ పాయింట్లను సాధించి బంగారు పతకాలు అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.

**శాస్త్రవేత్తగారాణించాలి..**నాపేరు సలాడి వెంకట శశిభూషణ్. నాన్న సుబ్బారావు ప్రైవేటు ఉద్యోగి. అమ్మ నాగపద్మిని గృహిణి. మా స్వస్థలం తణుకు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 9.83 గ్రేడ్ పాయింట్లుసాధించిఇన్స్టిట్యూట్ టాపర్‌గా నిలవడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం నేను హైదరాబాదులోని పేపాల్‌కంపెనీలో ఇంజనీరుగా చేస్తున్నాను. శాస్త్రవేత్తగా రాణించాలన్నదే నా ధ్యేయం.

**పాఠ్యంశాలు శ్రద్ధగావినాలి..**నాపేరు గుబ్బలహారిక.నాన్న శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. అమ్మ కనకలత జూనియర్ ఇంజనీర్.మా స్వస్థలం రామచంద్రపురం. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 9.12 గ్రేడ్ పాయింట్లు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈఎస్‌సి సర్వీసెస్ లో ఇంజనీర్‌గా స్థిరపడాలన్నదే నా జీవిత ఆశయం.

**కలసాకారం ..**నాపేరు మంత్రిప్రగడ సాయి అఖిల్ నాన్న శ్రీనివాసరావు సీనియర్ ఎకౌంటు మేనేజర్.అమ్మసూర్యకుమారి గృహిణి. మా స్వస్థలం విజయవాడ.మెకానికల్ ఇంజనీరింగ్‌లో9.56గ్రేడ్‌పాయింట్ సాధించ దం ఎంతో గర్వంగా ఉంది. ప్రస్తుతం నేను క్యాట్ విజన్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను. వార్షికవేతనంగా రూ7.5లక్షలు అందు కుంటున్నాను. నాకల సాకారమైనందుకు ఎంతో సంతృప్తిగా ఉంది.

**నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి ..**
నా పేరు టంకాల దీప్తి సాయి. నాన్న టిసిఎస్ గుప్తా వ్యాపారవేత. అమ్మ జయలక్ష్మి గృహిణి. మా స్వస్థలం శ్రీకాకుళం. ఈఈఈ కోర్స్‌లో 9.09 గ్రేడ్ పాయింట్లు సాధించడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం నేను ఎల్ అండ్‌టి కంపెనీలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీగా పనిచేస్తున్నాను. వార్షిక వేతనం 6.5 లక్షలు.

### విద్యా బోధనలో నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలి



భీమడోలు,మేజర్‌న్యూస్:మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమగ్ర శిక్ష, ఏలూరు సహాయ పర్యవేక్షణ అధికారి ఆర్.రామారావు కోరారు. భీమడోలు హైస్కూల్లో శనివారం భీమడోలు పాఠశాలల సముదాయా లకు చెందిన ఉపాధ్యాయులకు విద్యాబోధనపై పునఃశ్చరణ తరగతుల ను నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ పర్యవేక్షణ అధికారి పాల్గొనగా,అతిథులుగా మండల విద్యాధికారులు శ్రీనివాస రావు, భాస్కర కుమార్ పాల్గొన్నారు.కార్యక్రమానికి భీమడోలు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అహ్మద్ అధ్యక్షత వహించారు. మండల విద్యాధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ,ప్రస్తుత విద్యా సంవత్సరం మండలంలోని భీమడోలు, పూళ్ళ, గుండుగొలను, పొలసానిపల్లి బాలయోగి గురుకులం(బాలికలు) ఉన్నత పాఠశాలలలో సీబీఎస్సీ తరగతులు ఆంగ్లమాధ్యమంతో ప్రారంభమయ్యాయన్నారు.

కార్యక్రమంలో భీమడోలు పాఠశాలల సముదాయాలు పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు క్లస్టర్ రిసోర్స్ మొబైల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పత్రికారంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకం



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** జాతీయ పత్రిక రంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకపాత్ర పోషిస్తుందని ఏలూరు జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు వనాబత్తిన విజయకుమార్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు జెండా స్తూపం పై జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ 1957లో 36 మంది సభ్యులతో ప్రారంభమై రాష్ట్ర విభజన జరిగిన సమయానికి 16400 మందికి పైగా ఐజేయు అనుబంధ రాష్ట్ర సంఘాల్లో అతి పెద్ద యూనియన్‌గా గుర్తింపు పొందిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తున్న యూనియన్ ఇంకను విజయ పదంలో నడిపించాలని కోరారు. జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో గుంటూరు చంద్రశేఖర్,పరిసే నందీశ్వరరావు , బివి నరసింహారావు ,నల్లపు శివ, బొర్రా శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సకల దోష నివారణకు అగ్నిహోత్రం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పి ఎన్ టి కాలనీ లోని తాతయ్య పండు ఇంటి వద్ద ఆరోగ్య సిద్ధి కోసం,పురాతన కాలం నుండి ఋషి పుంగవులు అనుసరిస్తున్న మార్గాన్ని కొనసా గింపు చర్యగా అగ్నిహోత్రం నిర్వహిస్తున్నామని ఆరా ఫౌండేషన్ అధ్యక్షులు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. అగ్నిహోత్రం ద్వారా అనారోగ్య దోషాలు నివారణ అవుతాయని, ఇంటిలో వాస్తు దోషం,గృహ దోషం అనారోగ్య దోషాల నివారణకు ప్రతిరోజు ఉదయం సూర్యోదయ కాలమునందు, లేదా ప్రతిరోజు సూర్యాస్త మయం కాలమునందు ఈ క్రతువు నిర్వహిస్తే అన్ని విధాలా మంచి జరుగుతుందని రామకృష్ణ తెలియజేశారు. ఈ క్రతువులో ఉపయోగించే దాదులన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవేనని,శ్వాస కోస సంబంధమైన దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఇది నివారణస్తుందని తాతయ్య పండు దంపతులు తెలియజేశారు

### ఈ ఎం హై స్కూల్, విద్యార్థులకు తృతీయ బహుమతి



**కలిదిండి,మేజర్ న్యూస్:** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని,ఏలూరు జిల్లా పోలీస్ ఫెడరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కలిదిండి ఈ ఎం హై స్కూల్,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాలోని తృతీయ బహుమతిని గెలుచుకున్న విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జిల్లా విద్యాశాఖ అధికారి. అబ్రహం ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు,ఉపాధ్యాయ బృందానికి, కర్ర సాము కోచ్ ఏ. మధుకి స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు మరియు, చైర్మన్ సానా.మీనా సరస్వతి ప్రిన్సిపాల్ కేజే పాండురంగారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితుల్ని శిక్షించాలి






**పెదవేగి,మేజర్ న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో ఈ 9వ తేదీన వెస్ట్ బెంగాల్ నందు మెడికో విద్యార్థిని ఆర్‌జికార్ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న డాక్టర్ మౌమితని కళాశాల ఆవరణలో అత్యాచారం చేసి తర్వాత హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కళాశాల యందు ర్యాలీ నిర్వహించారు. దంత కళాశాల నర్సింగ్ కళాశాల ఇబ్బంది విద్యార్థులు పాల్గొని దోషులను కఠినంగా శిక్షించాలని కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్,సెక్రెటరీ ఫాదర్ జి. మోజస్ ఆధ్వర్యంలో నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్వోడిస్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వంశీ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. దేవి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కెనరా బ్యాంక్ ద్వారా ఉపకార వేతనాలు పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల ఏ వి ఎస్ ఎం మున్సిపల్ హై స్కూల్‌కు రాయపూడి భవానీ ప్రసాద్ ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ ప్రోత్సాహంతో గత సంవత్సరం ప్రతిభ కనబరిచిన 5 గురు ఎస్సీ, ఎస్ టి విద్యార్థులనుకు స్కాలర్షిప్ ఎనిమిదో తరగతి తొమ్మిదో తరగతి పదో తరగతి విద్యార్థులకు 5వేల రూపాయలు చొప్పున 5,6,7 తరగతి విద్యార్థులకు 3వేలు చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వంశీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులును గుర్తించి కెనరా బ్యాంకు ద్వారా,ఉపకార వేతనాలు అందిస్తామని. గతంలో హై స్కూల్ కి స్పోర్ట్స్ కిట్స్ కూడా పంపిణీ చేసామని. ఈ స్కాలర్షిప్ ను వినియోగించుకుని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సురేష్,రాయపూడి భవాని ప్రసాద్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం.సురేష్ బాబు,ఉపాధ్యాయులు రాంజీ అంబేద్కర్, దాసరి రాజ్ కుమార్. గోపికృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి నిమ్మల కుమారుడు దరహాస్ జన్మదినం సందర్బంగా భోజనాలు



**పాలకొల్లు, మేజరన్యూస్:** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమారుడు సాయి దరహాస్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులు,పేదలకు, అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు.స్వీటు, పలావ్,కోడిగుడ్డు,కాయగూరలు,సాంబారు,పెరుగుఇలా అన్ని రకాల తో వడ్డించారు. టిడిపి శ్రేణులు కేక్ కోసి అందరికి పంచారు.

### సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జేసి రాహుల్ కుమార్



నరసాపురం,మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన టి.రాహుల్ కుమార్ రెడ్డి నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం అచ్యుత్ అంబారిష్‌తో మాట్లాడి సబ్ కలెక్టర్ కార్యాలయము పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం రికార్డ్ రూమ్‌లో పాత ఫైల్స్ అమరికను పరిశీలించి, భద్రతా చర్యలపై ఆరా తీశారు.మీటింగ్ హాలు, వీడియో కాన్ఫరెన్స్ హాలు,కార్యాలయం సిబ్బంది పనిచేసే విభాగాలను ఆయన పరిశీలించి,పిజిఆర్ఎస్ ఫిర్యాదులను ఎప్పట కప్పుడు పరిష్కరించాలని,బియాండ్ ఎస్.ఎల్.ఎలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని సిబ్బందిని ఆదేశించారు. ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబారిష్, కార్యాలయం ఏవో సి.హెచ్ పెద్దిరాజు, తాహసిల్దార్ టీ.రాజేశ్వరి,సిబ్బంది ఉన్నారు.

# మమత మల్టీ స్పెషాలిటీ సేవలు మరువలేనివి

**– ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎమ్మెల్యే బాలరాజు వెల్లడి**





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరంద్వారా మల్టీ స్పెషాలిటీ వైద్యం అందించిన మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులకుడాక్టర్లకు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.శనివారం మండలంలోని కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంగారెడ్డిగూడెం మమతా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో మమత ఆసుపత్రి మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. తలసేమియా బాధితులు కోసం రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడంపట్ల యాజమాన్యసేవలను కొనియాడారు. కలకత్తాలోని ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం చేసి హత్య చేసిన దండగలను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు మరణించిన డాక్టర్‌కు సంఘీభావం తెలుపుతూ రెండు నిమిషాలు వైద్య శిబిరంలో మౌనం పాటించారు. అంతకుముందుఆయన గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి జనసేన నాయకుల మొక్కులను చెల్లించారు.అలాగే స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కులు నాటి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ప్రతిరోజు పాఠశాలలో పెడుతున్న భోజనం రుచికరంగా ఉంటున్నది లేనిది అడిగి తెలుసుకుని వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, బండారు అనిల్‌కుమార్,గుండెల్లి లక్ష్మీ నారాయణ, చీమకుర్తి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మమత మల్టీ స్పెషాలిటీ వైద్య అధికారులు జనరల్ మెడిసిన్ డాక్టర్ మలహోత్ర, డాక్టర్ డీ.జోష్ణనరాణి,డాక్టర్. పి.సాయినందన్ రెడ్డి, సీఈవో. చిన్ని, పిఆర్ఓ.వి.నరేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన డాక్టర్లు - న్యాయం చేయాలంటూ నినాదాలు






**నరసాపురం,మేజర్‌న్యూస్:** వైద్య సేవలు అందించే డాక్టర్లు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేయాలని, న్యాయం కోరుతూ రోడ్ ఎక్కి నిరసన తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో ఆర్ జి కర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ మౌమిత డెబ్ నాత్‌పై హత్యాయత్నం చేసి, హతమార్చడాన్ని నిరసిస్తూ ర్యాలీ చేశారు. శనివారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పట్టణంలోభారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బల్ల మురళి,యల్.నరసింహారావులు మాట్లాడుతూ వైద్య రంగంలో సేవలందిస్తున్న వ్యక్తులపై ఇటువంటి దాడులు జరగటం దుర్మార్గమని,వెంటనే ప్రభుత్వంస్పందించిదోషులను శిక్షించా లన్నారు. ఐఎంఏ పిలుపుమేరకు విధులను బహిష్కరించి రోడ్లపై నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక పాత బజార్ నుండి, మెయిన్ రోడ్డు, మొగల్తూరు రోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని కొంతసేపు నినాదాలుఇచ్చారు.

అనంతరం ఆర్డీవో అచ్యుత అంబరీష్‌కు వినతిపత్రం అందించారు. డాక్టర్లకు సంఘీభావంగా వివిధ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న నర్సులు, పారామెడికల్ సిబ్బంది, నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్లు ఇలపకుర్తి ప్రకాష్, కోటేశ్వరరావు, ఐడిఏ సభ్యులు సాంబ మూర్తి,రాంబాబు, పద్మావతి, దేవి కృష్ణ, రాజ్యలక్ష్మి,సుప్రియ,శేషు కుమారి, వినీల తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉండాలి



భీమడోలు,మేజర్‌న్యూస్:విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉండాలని భీమడోలు ఎంపిడిఓ. సి.హెచ్.పద్మావతి దేవి అన్నారు. మాంటిస్సొరి విద్యాసంస్థల అధినేత కె.ప్రేమకుమార్ ఆధ్వర్యంలో భీమడోలు శ్రీ మాధురి జూనియర్ కళాశాల వేదికగా స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు ,సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రముఖుల చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమడోలు ఎంపిడిఓ పాల్గొనగా,అతిథిగా మండల విద్యాధికారి-2 భాస్కర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎంపిడిఓ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వల్ల వారిలో పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఆత్మవిశ్వాసం, తమపై తమకు నమ్మకం ఏర్పడతాయని వివరించారు.ఇవన్నీ విద్యార్థులు చదువుకునే సమయంలో వారుఉన్నతస్థానాలకు ఎదిగేందుకు పరోక్షంగా సహకరిస్తాయని వివరించారు. మరొక అతిథి మండల విద్యాధికారి మాట్లాడుతూ,విద్యార్థులు క్రీడల్లో పాల్గొని గుర్తింపు పొందడం ద్వారా చదువుతోపాటు,ఉపాధినిసాధించడంలో రాయితీలను సాధించవచ్చునని వివరించారు. కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో వస్తున్ననూతన మార్పులకు అనుగుణంగా చదువుకోవడంతో పాటు, ఎన్.సి.సి వంటి అంశాలలో క్యాడెట్లుగా చేరి ప్రత్యేక గుర్తింపు పొందాలని కోరారు. మాంటిస్సొరి విద్యాసంస్థల అధినేత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఐదు అంశాల్లో క్రీడా పోటీలు వారిలో విజ్ఞానం పెరగడానికి క్విజ్ పోటీలు, దేశభక్తి గీతాలు ఆలాపన, వక్తృ త్వం,వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్ర మంలో కళాశాల ప్రధాన ఆచార్యులు అశోక్, కేసరి, ఇంచార్జి ప్రిన్సిపాల్ పి.బాలు పాల్గొన్నారు.

# పెనుగొండ మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**పెనుగొండ,మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుతూ పెనుగొండ మానవత శాఖ జెండా ఊపి ప్రారంభించారు. పెనుగొండ పురవీధులలో సాగిన ఈ శాంతి ర్యాలీను ఉద్దేశించి గాంధీబొమ్మల సెంటర్ వద్ద విజయరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచశాంతి అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని, ప్రతి పౌరుడు ప్రపంచశాంతి ఐక్యతకు కట్టబడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ప్లాస్టిక్ రహతసమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కర్రీ నరేందర్ రెడ్డి , షేక్ మస్తాన్, యలమర్తి నరసింహారావు, నూలి నవీన్ కుమార్,పొదిల పతీష్, నర్సమాంబ, కొప్పిశెట్టి సూర్యనారాయణ ,కొమ్ముల రామకృష్ణ, తానేటి దివాకర్,విజయ్,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రం జీలుగుమిల్లిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీ మానవహారం చేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ట్రైనీడాక్టర్‌పై పైశాచికత్వానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వైద్యులందరికీ ప్రభుత్వంరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో డా.గాయత్రి, డా.హేమ లత,డా.రాగ చందు, డా.దివ్య 3 ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించిన డిఎఓ

**అగిరిపల్లి:మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా వ్యవసాయాధికారి (డిఎవో) హబీబ్ బాషా ఆగిరిపల్లి మండలము లోనీ వడ్లమాను ,ఆగిరిపల్లి గ్రామాలలో శనివారం పర్యటించి ఈ -క్రాప్ (పంట నమోదు) నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయా ధికారి మాట్లాడుతూ రెవిన్యూ, వ్యవసాయశాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాయింటు అజమాయిషి ద్వారా పంట నమోదు చేయడం జరుగుతు ందని తెలిపారు. ఈ క్రాప్ జాయింట్ అజమాయిషి పద్ధతి ద్వారా జియో ఫెన్సింగ్, జియో ఆధారిత విధానము ద్వారా పంట నమోదు వి ఎ,వి హెచ్ ఎలు క్షేత్ర స్థాయిలో ఎలా చేస్తున్నారని పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పంటనమోదు చేస్తున్న రైతు సేవా కేంద్రము సిబ్బందికి సూచనలు ఇచ్చారు. విఎ,విహెచ్ఎలు ,వి ఆర్‌వోలు,విఎస్‌లు కలిసి, పంట సాగు చేసిన ప్రతి ఒక్క సర్వే నంబరు లో జియో ఫెన్సింగ్, జియో ఆధారిత విధానములో ఈ క్రాప్ చేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేస్తారని,రైతులందరూ మీ రైతు సేవా కేంద్రం ద్వారా మీ పొలంలో ఏ సర్వే నంబర్లులలో,ఏ ఏ పంటలు



వేశారో,ఏపంట ఏరకమువేసారో,వాటిని పంట నమోదు చేయించుకుని, రసీదు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిపి.చెన్నారావు,ఏఈవో,ఆర్ఎస్‌కే ఇంచార్జిలు, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జిలు,ప్రకృతివ్యవసాయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో నిర్వహించిన ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరంను పాలకొల్లు పట్టణ సీఐ రజనీ కుమార్ ప్రారంభించారు. శిబిరంలో పాలకొల్లు విజయ ల్యాబ్ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత కొమ్ముల మురళీకృష్ణ నేతృత్వంలో సిబ్బంది పరీక్షలు జరిపారు. పాలకొల్లు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షల ఏర్పాటు చేసినందుకు ఐజేయు తరపున ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి ముత్యాల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నమట్ల కబర్థి, జక్కంపూడి కుమార్, తులా రామలింగేశ్వరరావు, శిడగం సురేందర్, పాత్రికేయులు పిటి వెంకటేశ్వరరావు, బుడ్డిగ గోపి, బండి శ్రీనివాస్, కూనపరెడ్డి చిన్ని, కటకంశెట్టి రాంబాబు,తమ్మినీడి మురళీకృష్ణ, మానాపురం సత్య




నారాయణ, కే.శాంతారామ్ , గోపరాజు గోపి, గజ్జరపు సురేష్, మద్దా విజయ లాజరస్, రాపాక రవిబాబు, పడాల గోపికృష్ణ, కర్రా నాయుడు, శీలబోయిన జయరామకృష్ణ, రేలంగి సుధాకర్, దోశా శాంతి, పవన్, పోకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా నేత శ్రీరామమూర్తి భౌతిక దేహం ఆశ్రం ఆసుపత్రికి అప్పగింత




**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ పాత పశ్చిమగోదావరి జిల్లా పూర్వ సెక్రటేరియట్ సభ్యులు,రైతు సంఘం నాయకులు వలవల శ్రీరామ్మూర్తి(94సం.) శనివారం మరణించారు. కిడ్నీ వ్యాధికి గురై చికిత్స పొందుతూ రాజమండ్రి ఆసుపత్రిలో మరణించారు ఆయన మరణాంతరం కళ్ళు,అవయవదానం చేయాలని సంకల్పించారు ఈమేరకు రాజమండ్రిలో కంటి దానం అనంతరం ఆయన స్వగ్రామం పాలకొల్లు పట్టణంలో అంతిమయాత్ర సాగించారు తుదకు ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీకి ఆయన భౌతిక దేహాన్ని బంధువులు,పార్టీశ్రేణులు అప్పగించారు ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ చివరివరకు ప్రజలు పార్టీ కోసం పనిచేసిన ధన్యజీవి అని స్మరించుకున్నారు. ఈసభకు సిపిఎం ఏలూరు జిల్లాకార్యదర్శి ఏ.రవి అధ్యక్షత వహించారు ఈసభలో పశ్చిమగోదావరి జిల్లాకార్యదర్శి బి.బలరాం పూర్వ జిల్లాకార్యదర్శి చింతకాయల బాబురావు తదితరులు మాట్లాడారు ఈసభలో సిపిఎం నగర కార్యదర్శి పళ్ళెం కిషోర్ రైతు,వ్యవసాయకార్మిక, మహిళా సంఘం జిల్లాకార్యదర్శులు వివిధ ప్రజా సంఘాల జిల్లానాయకులు కె.శ్రీనివాస్,పి.రామకృష్ణ ఏ.శ్యామలారాణి, జివి ఎల్.నరసింహారావు, పీవీ.నరసింహారావులతో పాటు శ్రీరామమూర్తి కుమారులు, మనుమడు, బంధువులు పాల్గొన్నారు.

## పొగాకు పనివారల సంఘం నేత కుటుంబానికి చేయూత



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణం పొగాకు పనివారల సంఘానికి ఆయన కుటుంబానికి తీరని లోటని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం జోగి నాగేశ్వరరావు కుమారులు జోగి సుబ్రహ్మణ్యం నాగరాజు లను పొగాకు పనివారల సంఘ నాయకులు బండి వెంకటేశ్వరరావు కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు కోశాధికారి చింతపల్లి కూర్మారావు ఉపాధ్యక్షులు బరగడ పోతురాజు నాగేశ్వరరావు పనిచేస్తున్న ముఠా మేస్త్రి కాట్రు వెంకటేశ్వరరావు కలిసి నాగేశ్వరరావు కుటుంబానికి సంఘం నుంచి 10వేల రూపాయలు, పనిచేస్తున్న షాపు యజమాని నుండి 15 వేల రూపాయలు మొత్తం 25 వేల రూపాయలు అందజేశారు.

## వేగవంతంగా సొసైటీల కంప్యూటరైజేషన్ ప్రక్రియ



పాలకొల్లు,మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీ సొసైటీలో అకౌంట్స్, ఆడిట్ అభ్యంతరాలు తదితర విషయాలపై సమీక్షించి, జరుగుతున్న కంప్యూటరైజేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో ఉన్న 122 సంఘాలు ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను గడువులోగా వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని పరపతి సంఘాలకు డిసిసిబి ఫైనాన్స్ చేయడం జరుగుతోంది. నాలుగు స్థాయిల్లో కంప్యూటరైజేషన్ చేపట్టాల్సి ఉండగా, సంఘాల్లో ప్రస్తుతం డేటా క్యాప్చర్ టూల్ స్థాయిలో కంప్యూటరైజేషన్ జరుగుతోందని, కేటాయించిన గడువులోపు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసి పంపించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు,డిసిసిబి జనరల్ మేనేజర్ మాధురి, పర్సన్ ఇంచార్జ్ విజయలక్ష్మి, బ్యాంకు సూపర్వైజర్ ప్రవీణ,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 'సుప్రీం' తీర్పు సమీక్షించాలంటూ మాలల మహా ర్యాలీ






**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు పాత బస్ స్టాండ్ దగ్గర గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాది మంది మాలలు మహా ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

జిల్లా కలెక్టర్ కి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని కోరారు. ప్రయివేటు రంగ సంస్థల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని, ముందు జన గణన,కుల గణన జరిగిన తరువాతే వర్గీకరణ పార్లమెంటు ఆమోదంతో రాజ్యాంగ బద్దంగా అమలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో మెండెం సంతోష్ కుమార్,నేతల రమేష్ బాబు, నూకపెయ్యి కార్తీక్, ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్,దాసరి రమేష్,అలగ రవి,అబ్బూరి అనీల్, ఎరికిపాటి విజయ్, కాపుదాసి రవి, మత్తే బాబి, దాసరి నాగేంద్ర కుమార్, మేరుగు సత్యనారాయణ, చిన్నం సునీల్,పాము మాన్ సింగ్, జక్కుల బెనర్జీ, మేడిద నికోలా, కొరబండి బాబురావు, గొల్ల కిరణ్,దాసరి శ్యామ్, గొల్ల నరేష్,ఈపిజర్ల మణిరాజ్, పులవర్తి డేవిడ్,కొయ్యగర్ల శ్యామ్, పెద్దగర్ల స్వరూపరాణి, గోపవరం సర్పంచ్ వాణి, ఉర్ల విద్యాసాగర్,పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, మాత్రపు లోకేశ్వర రావు తదితర నాయకులు, ఏలూరు నగరం లోని పలు పేటలనుండి, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వందలాది మాలలు పాల్గొన్నారు.

# ఏపీ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ నిరసన

**ఏలూరు,మేజర్ న్యూస్:** కలకత్తా ఆర్ జి కార్ హాస్పిటల్ నందు వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో దోషులను శిక్షించాలని దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ ఆందోళనలకు ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటీ యూనియన్ మద్దతు తెలిపింది శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద ఏపీ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో దీనిపై నిరసన తెలియజేసి ఐఎంఏ నాయకులు డాక్టర్ ఏఎస్ రామ్ కి యూనియన్ నాయకులు మద్దతు లెటర్‌ను అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బివి సత్యనారాయణ మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్య దాడిని ఖండించారు ఎలాంటి ఘటనలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా వ్యవహరించాలని డిమాండ్ చేశారు అనంతరం వారి చేపట్టిన నిరసన ర్యాలీలో ఫైర్



స్టేషన్ వరకు యూనియన్ సభ్యులందరూ పాల్గొని మద్దతు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటిటీస్ యూనియన్ నాయకులు మహేష్ దుర్గారావు గణేష్ నరేష్ రామకృష్ణ కిషోర్ విజయ్ యూసఫ్ నోయల్ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో ఏపీయుడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం



**భీమవరం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే )68వ ఆర్భవ దినోత్సవం సందర్భంగా భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో 68వ ఆవిర్భావ దినోత్సవం సిఐటియు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జె వెంకటేశ్వరరావుని సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వివిఎస్ సాయిబాబా హాజరయ్యారు. అధ్యక్షత వహించిన భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె.వి ప్రసాద్ మాట్లాడుతూ 1957 ఆగస్టు 15న ఆవిర్భావ దినోత్సవం జరిగింది. అప్పటినుంచి అంచులంచెలుగా ముందుకు దూసుకుపోవడం జరిగింది నేటికి 67 సంవత్సరాలు పూర్తి చేసుకుని 68వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు ఎర్రం శెట్టి గిరిజాపతి మాట్లాడుతూ జె వెంకటేశ్వరరావు జేవియర్ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేలమంది జర్నలిస్టులు ఆయన శిష్యులేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జెవెంకటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు వివిసాయిబాబా,సీనియర్ పాత్రికేయుడు ఎర్రంశెట్టి గిరిజాపతి, ప్రధాన కార్యదర్శి కమ్మిల హనుమంతరావు, కోశాధికారి జి.శ్రీనివాస్,సహాయకార్యదర్శులు బొక్కా రామాంజనేయులు (నాని), ఆది నిమ్మల, కార్యవర్గ సభ్యులు కె. మధు భాస్కర్, రాజశేఖర్, టి.అయ్యప్పా,వివివిఅయ్యప్పా,ఎన్.నాగరాజు,కే.తేజారావు పాల్గొన్నారు.

# అత్యాచార యత్నానికి ప్రయత్నించిన ముగ్గురు నిందితుల అరెస్టు

ఏలూరు,మేజర్ న్యూస్: ఈనెల 17వ వతేదీ తెల్లవారు జామున ఏలూరు జిల్లా ఏలూరు 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలలో ధర్మాజీ గూడెం మండలానికి చెందిన ఒక మహిళ పై ముగ్గురు యువకులు బలాత్కరించటానికి ప్రయత్నించిన ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్ సూచన మేరకు ఏలూరు సబ్ - డివిజన్ డిఎస్‌పి డి .శ్రవణ్ కుమార్ ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యం లో సదరు నేరము చేసిన వ్యక్తుల జాడ కనుగొనుటకుగాను టీమ్ ను ఏర్పాటు చేశారు. సదరు టీమ్ ఇంచార్జ్ యన్.లక్ష్మణ్ బాబు,హెడ్ కానిస్టేబుళ్లు బి.మల్లికార్జునరావు, వై ఎన్ మూర్తి, పోలీస్ కానిస్టేబుళ్లు బి.నాగార్జున, క.రమేష్,ఏ .యశ్వంత్ కుమార్ కలిసి ఒక టీమ్ గా ఏర్పడ్డారు. 17వ తేదీన మద్యాహ్నం ఏలూరు 1 వ పట్టణ ఏలూరు పట్టణం, గజ్జులవారి చెరువు దగ్గరలోని, బిట్టు బార్ ఎదురుగా గల రోడ్డు పై ముగ్గురు ముద్దాయిలను అదుపులోనికి తీసుకున్నారు.

**ముద్దాయిల వివరాలు ...**

ఏ.1.నూతిపల్లి పవన్ 20సంవత్సరాలు,ఐబీఎమ్ చర్చ్ ఎదురుగా,చెంచు కాలనీ రోడ్డు, టీచర్స్ కాలనీ,ఏలూరు.ఏ 2.నారపాటి నాగేంద్ర 26 సంవత్సరాలు,ఎస్సీమాల,సాయిబాబాగుడిదగ్గర,లంబాడిపేట, ఏలూరు. ఏ 3. గడ్డి విజయ్ కుమార్(నాని)సన్/ఆఫ్ దుర్గారావు, 24 సంవత్సరాలు, 13 రోడ్డు, ఎమ్మార్ ఆర్ కాలనీ,ఏలూరు. అనే ముగ్గురు



ముద్దాయిలను:అరెస్టు చేసినట్టు తెలిపారు. ఏలూరు 1టౌన్ పీఎస్ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్, ఏలూరు వారి ఎదుట ప్రవేశ పెట్టగా జడ్జి ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించా రు. ఈ కేసు దర్యాప్తు లో పాల్గొన్న ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజశేఖర్ ,సబ్-ఇన్స్పెక్టర్ యన్. లక్ష్మణ్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు బి .మల్లికార్జునరావు, వై.ఈ ఎన్.మూర్తి,కానిస్టేబుళ్లుబి.నాగార్జున,కె.రమేష్,ఏ.యశ్వంత్ కుమార్‌ల ను ఏలూరు జిల్లాఎస్‌పికె.ప్రతాప్‌శివ కిషోర్ అభినందించారు.

# మానవతా శాంతి ర్యాలీ




ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: మానవత మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కాలేజ్ దగ్గర నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆర్చి గేటు వరకు నిర్వహించారు. ఆగస్టు 22వ తేదీ 2004వ సంవత్సరంలో శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి మానవతా దృక్పథంతో స్థాపింపబడిన మానవత సంస్థ అనేక సేవలు అందిస్తూ ప్రజలకు చేరువవుతూ వచ్చింది. అంతేగాక దిన దిన ప్రవర్తమానమై రాష్ట్రంలోని 13జిల్లాలకు విస్తరించింది. అనేక సేవా కార్యక్రమాలతో దాతల విరాళాలతో కొనసాగిస్తుంది. దానిలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22వ తారీకు వరకు మానవత శాంతి వారోత్సవాలు జరుపుకుంటూ వస్తున్నది దానిలో భాగంగా శనివారం ఉదయంద్వారకాతిరుమలలో శాంతిర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ శాంతి ర్యాలీలో అనేకమంది ద్వారకాతిరుమల మండల శాఖ కార్యవర్గం,తణుకు మండల శాఖ ముఖ్యులు దాతలు పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా శ్రీనివాస కాలేజ్ విద్యార్థులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.


## నిందితుడిని కఠినంగా శిక్షించాలి



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** కలకత్తా మెడికో విద్యార్థినిపై అత్యాచారం - హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పెనుగొండ మండలం పిహెచ్సి డాక్టర్ల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ షేక్ చవర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం వైద్య వృత్తి ఎంచుకొని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య వృత్తిని ఎంచుకొని వైద్య సేవలు అందిస్తున్న ఒక పీజీ విద్యార్థిని పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలని కోరారు. మార్టేరు పిహెచ్సి డాక్టర్ మల్లిక మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఒక మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రాష్ట్రంలో మెడికో డ్యూటీ డాక్టర్ విద్యార్థినిపై అత్యాచారం, హత్య జరగడం మహిళా లోకానికి సిగ్గుచేటు అన్నారు. డాక్టర్ వినోద్ కుమార్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, మెడికల్‌ఆఫీసర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


### కలకత్తా వైద్యురాలిపై హత్యాచార ఘటన అమానుషం

**ఏలూరు,మేజర్‌న్యూస్:**పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో జూనియర్ వైద్యురాలి పై జరిగిన హత్యాచార ఘటన పట్లా ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజక వర్గ జనసేనపార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు విచారం వ్యక్తం చేసారు.



ఇలాంటి ఘటనలు జరగడం దురదుష్టకరం.. దోషులు ఎంతటి వారైనా కూడా కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి అమానుష ఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాల్సిన భాద్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు.

## లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి గ్రామ శివారులో ఏపీ 39 యూపీ 11 33 నెంబర్ గల కాంక్రీట్ మిక్సర్ లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. వివరాలు ప్రకారం పి కన్నాపురం కోకోకోలా కంపెనీకి వెళుతుండగా అదుపుతప్పి పంట బోదులోకి బోల్తా పడింది. డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుని మృతి చెందాడు. స్థానికులు సహాయంతో డ్రైవర్ని బయటకు తీశారు. లారీ యజమాన్యం వారు డ్రైవర్ కుటుంబానికి విషయం తెలిపి ద్వారకాతిరుమల పోలీస్ వారికి సమాచారాన్ని అందించారు. ఎస్సై సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.